క్లుప్తంగా

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ


విగ్రహావిష్కరణలో పాల్గొన్న డాక్టర్ భారతి, పూర్ణ

అగనంపూడి: మానవాళి విజ్ఞానం, వికాసం, వివేకానికి మూలం సరస్వతీ దేవి అని అగనంపూడి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భారతి అన్నారు. 85వ వార్డు పెదమడక ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతీదేవి విగ్రహావిష్కరణలో ఆమె మాట్లాడారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దానబాల అప్పలనాయుడు, దేవి దంపతులను అభినందించారు. జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానందశర్మ (పూర్ణ, జేసీఎస్ క్లస్టర్ కోఆర్డినేటర్ వాడపల్లి రామచంద్రరాజు, డాక్టర్ కె.జె.నాయుడు, మోటూరి వెంకటరమణ, గుడే సుశీలా గజేంద్రరావు, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాకలో 'వికసిత్ భారత్' యాత్ర

గాజువాక: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా బీజేపీ నాయకులు గాజువాకలో వికసిత్ భారత్ యాత్రను నిర్వహించారు. ఈ యాత్రను పార్టీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు గురువారం ప్రారంభించారు. ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని లైవ్‌లో వీక్షించారు. జీవీఎంసీ ఏపీడీ ఎల్.రాము, గాజువాక పీహెచ్‌సీ వైద్యురాలు మౌనిక, సీహెచ్‌వో నాగ అప్పారావు, పోస్టల్ ఆఫీసర్ శ్రీనివాస్, నాయకులు సోంబాబు, గూటూరు శంకరరావు, కట్టా పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై విజ్ఞాన్ కళాశాలకు పురస్కారం


అవార్డు అందిస్తున్న ఏపీ జెన్‌కో ఎండీ చక్రధర్‌బాబు

అగనంపూడి: దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలకు స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు దక్కింది. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు ఈ అవార్డును కళాశాల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన వినియోగం విషయంలో విజ్ఞాన్ యాజమాన్యం అన్ని ప్రామాణికాలు పాటించిందన్నారు. పోటీల్లో 500 సంస్థలు పాల్గొన్నాయని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ జె.సుధాకర్ మాట్లాడుతూ కళాశాలలో స్థిరమైన ఇంధన పొదుపు పాటిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విజ్ఞాన్ డీన్ హరగోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణతో కార్మికులకు తీరని నష్టం

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణతో కార్మికులకు తీవ్రనష్టం వాటిల్లుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఐక్య పోరాటాలతో దీనిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 1043వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా కట్టబెడితే.. మౌలిక సదుపాయాల కల్పనలన్నీ ఆ కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోయి ప్రజలపై పన్నుల భారాలు మరింత పెరుగుతాయన్నారు. ప్రజల సొమ్ముతో ప్రభుత్వరంగ సంస్థలను అభివృద్ధి చేసి, ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే వారు లాభాలు దండుకుని ప్రజలను అణచివేస్తారన్నారు. అందుకే విశాఖ ఉక్కుతో సహా అన్ని ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని, లేకుంటే బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు

సీఎం స్ఫూర్తి.. సేవా దీప్తి

అందరి క్షేమం ఆకాంక్షించే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును నియోజకవర్గంలో గురువారం పండగలా నిర్వహించారు. సంక్షేమ ప్రదాత స్ఫూర్తితో వాడవాడలా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన శిబిరాల నిర్వహణ, పేదలకు చీరల పంపిణీ, రోగులకు పండ్లు అందజేత వంటి కార్యక్రమాలతో తమ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

- పండగలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవం
- సంక్షేమ ప్రదాత స్ఫూర్తితో విస్తృతంగా సేవా కార్యక్రమాలు


పాత గాజువాకలో రక్తదానం చేస్తున్న యువకులు


72వ వార్డులో రగ్గులు పంపిణీ చేస్తున్న చందు, వాసు తదితరులు

పెదగంట్యాడ: ప్రతీ పేద కుటుంబాన్ని ఆదుకునే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పెదగంట్యాడ జంక్షన్‌లో కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్వై నాయుడు, బొడ్డు గోవింద్, రామలక్ష్మి, ఒమ్మి ఈశ్వరి, సత్తిరెడ్డి, విజయలక్ష్మి, త్రినాథ్ పాల్గొన్నారు.

122 మంది రక్తదానం

గాజువాక: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు (చందు) ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అమ్మ బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 122 మంది యువకులు స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చందు తన సొంత నిధులతో రక్తదాతలకు రూ.2.50 లక్షల చొప్పున ప్రమాదబీమా అందజేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా బర్త్‌డే కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలోపార్టీ సీనియర్ నాయకులు ఉరుకూటి అప్పారావు, దామా సుబ్బారావు, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, బొడ్డు నర్సింహపాత్రుడు, రాజాన రామారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ వీవీఎస్ఎం రాజా, నాయకులు సిరట్ల శ్రీనివాస్, రెడ్డి జగన్నాథం, మాటూరి శ్రీనివాసరావు, అచ్చం నాయుడు, రామచంద్రరాజు, రంబ నారాయణమూర్తి, మంత్రి శంకరనారాయణ, వరదాడ చిట్టిబాబు, సంద్రాన నూకరాజు, పేరం రామకృష్ణారెడ్డి, కుప్పిలి సత్యనారాయణ, జీఎస్ఎన్ రాజు, ఇందుకూరి సాయిరాం, కొయ్య భారతి, నిర్మలారెడ్డి, ఇందుకూరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

- 66వ వార్డులో పేదలకు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ చీరలు పంపిణీ చేశారు. అంతకుముందు వార్డు పార్టీ కార్యాలయంలో బర్త్‌డే కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. క్లస్టర్ అధ్యక్షుడు ఎస్ఎండీ గౌస్, నాయకులు పాస్టర్ డేవిడ్‌రాజ్, పెదిరెడ్ల ఈశ్వరరావు, పేరం రామకృష్ణారెడ్డి, షఫీ, దేముడుబాబు, గూన శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, షేక్ ఆశ, ఉమాదేవి, వరలక్ష్మి, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.
- 72వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. అంతకుముందు బర్త్ డే కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షుడు రాజాన వెంకటరావు, నాయకులు రెడ్డి జగన్నాథం, ఉరుకూటి అప్పారావు, మధుసూదన్ రెడ్డి, రామిరెడ్డి, శ్రీనివాస్, ధనలక్ష్మి, దీప్తి, ఆదిలక్ష్మి, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.
- 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రెడ్డి జగన్నాథం, నాయకులు కోడూరు అప్పలాచారి, కటికల కల్పన, గెంజి సత్యనారాయణ, దామురోతు అప్పారావు, ఆర్టీసీ రాజు, నాయుడు, ఎస్.గిరిబాబు, బొండా సూరి, జి.నాగేశ్వరరావు, బొండా అప్పారావు, లావణ్య, శారద, జగదీశ్వరరావు, వాసు, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.
- 67వ వార్డులో డీసీఎంఎస్ మాజీ చైర్ పర్సన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షుడు ఎస్ఎండీ గౌస్, నాయకులు సూర్యనారాయణ, అచ్చింనాయుడు, చిత్రాడ అప్పారావు, అన్నపూర్ణ, సూర్య, లక్ష్మి, స్వామినాయుడు, నాగేశ్వరరావు, భీమరాజు, సాహిద్, సుంకర ప్రభాకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

68,69 వార్డుల్లో..

అక్కిరెడ్డిపాలెం: 68వ వార్డు మిందిలో వైఎస్సార్ సీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి కేక్ కట్ చేశారు. 69వ వార్డు హరిజనజగ్గయ్యపాలెంలో వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు, గాజువాక వైఎస్సార్ సీపీ సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు (చందు) కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డిపల్లి చిట్టిబాబు, వెంకట్రావు, గోలి కృష్ణ, ఈటి సురేష్, ఈటి వెంకట్రావు, తిరుపతి ప్రసాద్, సంద్రాన నూకరాజు, వరదాడ వెంకటరమణ, యువశ్రీ, కమరున్నీసా బేగం, మళ్ల కుమార్, పెట్ల అప్పారావు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు వితరణ

పెదగంట్యాడ: వైఎస్సార్ సీపీ నాయకుడు మంత్రి శంకరనారాయణ ఆధ్వర్యంలో నడుపూరులోని జనరేషన్ యువ అనాథశ్రమంలోని బాలలకు మంత్రి రాజశేఖర్ చేతుల మీదుగా నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. కులుకూరి మంగరాజు, చిక్కా సత్యనారాయణ, ఎంకేఎం మూర్తి, రామ్మోహన్ పాల్గొన్నారు.

- 65వ వార్డు బాపూజీ కాలనీలోని పాఠశాల విద్యార్థులకు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు పుస్తకాలు పంపిణీ చేశారు. నాగిశెట్టి శ్రీను, ఇరోతి గణేష్, ఎల్‌వీ రమణ పాల్గొన్నారు.
- 77వ వార్డు నమ్మిదొడ్డిలోని పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి పేదలకు చీరలు పంపిణీ చేశారు. వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.
- 76వ వార్డు నడుపూరు గాంధీపార్కు వద్ద వైఎస్సార్ సీపీ నాయకుడు దొడ్డి రమణ పేదలకు పండ్లు పంపిణీ చేశారు. తాటికొండ జగదీష్, పరంకుశం ప్రమీల, నరసింహమూర్తి పాల్గొన్నారు.
- మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో అనాథ బాలలకు పండ్లు పంపిణీ చేశారు.

87వ వార్డులో..

కూర్మన్నపాలెం: 87వ వార్డులో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి వాడపల్లి రామచంద్రరాజు, వడ్లపూడి ఈశ్వరరావు, బొడ్డేటి మోదీనాయుడు, కోమటి రమాదేవి, కాండ్రేగుల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

- కణితి గాంధీ బొమ్మ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో పార్టీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు, 86వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దామా సుబ్బారావు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, మహిళలకు చీరలు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు మార్పు శేషు, ముద్దపు దామెదర్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీను, బొండా గోవిందరాజులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.
- గాజువాక మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ప్రభుత్వాస్పత్రిలో రోగులకు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిత్రాడ వెంకటరమణ, ఆడారి శ్రీను, నరసింహమూర్తి, ఎల్ఐసీ నాయుడు, హరీష్ వర్మ, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.
- 88వ వార్డు యాదవజగ్గరాజుపేటలో వైఎస్సార్‌సీపీ నాయకులు నమ్మి శ్రీనివాస్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఉరుకూటి చందు క్షీరాభిషేకం చేశారు. గంద్రెడ్డి మహాలక్ష్మినాయుడు, నమ్మి దుర్గారావు, ఉరుకూటి అప్పారావు, మాడిస చిన్నారావు, మాడిస రాజు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పాలు, రొట్టెల పంపిణీ

అగనంపూడి: అగనంపూడిలో ఏరియా ఆస్పత్రిలో రోగులకు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా వాటిని రోగులకు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, నక్కా రమణబాబు, గుర్రం శ్రీను, సోమునాయుడు పాల్గొన్నారు.

- అగనంపూడిలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ జి.పూర్ణానందశర్మ (పూర్ణ), నాయకులు కేక్ కట్ చేశారు.
- 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్ ఆధ్వర్యంలో అగనంపూడి ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెంటెండెంట్ డాక్టర్ భారతి, జేసీఎస్ క్లస్టర్ కో–ఆర్డినేటర్ వాడపల్లి రామచంద్రరాజు, సీనియర్ నాయకులు నక్కా రమణబాబు, దానబాల అప్పలనాయుడు, గెద్దాడ సత్యవతి, సత్యనారాయణ, అప్పలరాజు, బలిరెడ్డి శ్రీను, దాము రోతు అప్పలరాజు, ఇల్లపు వాసు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో..

ఉక్కునగరం: 78వ వార్డులో సెక్టార్–11 కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి, ప్రజలకు పంపిణీ చేశారు. మహిళలు కోలాటం ప్రదర్శించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నాయకులు సాపే బ్రహ్మయ్య, రావాడ శివ, మాటూరి శ్రీనివాసరావు, ఎన్. రమేష్‌కుమార్, రేజేటి అప్పారావు, కె.అమ్మాజీ,వర్మ, బాషా, పుల్లారావు, ఆనంద్ పాల్గొన్నారు.

- స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ స్టోర్స్ వద్ద వైఎస్సార్‌టీయూసీ నాయకులు కేట్ కట్ చేసి పంపిణీ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వై. మస్తానప్ప, మార్టుపూడి పరదేశి, పిట్టారెడ్డి, దరిగి రవి, గాలి నూకరాజు, ఎస్.శ్రీనివాస్, ఎస్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకట్రామయ్య


అనాథలకు సరకులు అందిస్తున్న మంత్రి రాజశేఖర్ తదితరులు


87వ వార్డులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కోమటి శ్రీనివాసరావు


కణితిలో వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న ఉరుకూటి చందు, దామా సుబ్బారావు


67వ వార్డులో కేక్ కట్ చేస్తున్న పల్లా చినతల్లి, గౌస్ తదితరులు


రోగులకు పళ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వరలక్ష్మి, సూపరింటెండెంట్ డాక్టర్ భారతి


స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు


66వ వార్డులో మహిళకు చీర అందిస్తున్న కార్పొరేటర్ ఇమ్రాన్ తదితరులు


71వ వార్డులో చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాజాన రామారావు

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



అగనంపూడి హైస్కూల్ విద్యార్థికి ట్యాబ్ అందిస్తున్న కార్పొరేటర్ వరలక్ష్మి


ఇస్లాంపేట హైస్కూల్లో ట్యాబ్‌లతో విద్యార్థులు, కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి

అగనంపూడి: ట్యాబ్‌తో విద్యార్థుల చదువుల్లో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయని 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి అన్నారు. పరీక్షల్లో చక్కని ఫలితాలు సాధించగలుగుతున్నారన్నారు. అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 125 మంది 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ బైజూస్ కంటెంట్ ఉన్న ట్యాబ్‌ల వల్ల పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లే సత్తా విద్యార్థి దక్కించుకోగలడన్నారు. పాఠశాల హెచ్‌ఎం కృష్ణారావు, వైఎస్సార్సీపీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బంధం అప్పలరాజు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇస్లాంపేట హైస్కూల్లో 140 ట్యాబ్‌లు

పెదగంట్యాడ: ఇస్లాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం జి.ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వ ల భవిష్యత్తుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. చదువుకు, ప్రతిభకు పేదరికం అడ్డు రాకూడదన్న ఉద్దేశంతో విద్యారంగంలో సంస్కరణలు చేపట్టారన్నారు. ఇస్లాంపేట హై స్కూల్ విద్యార్థులకు 140 ట్యాబ్‌లు అందజేశారు.

- యారాడ పాఠశాలలో విద్యార్థులకు 27 ట్యాబ్‌లను హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం పంపిణీ చేశారు.

'జిందాల్‌తో ఒప్పందం బహిర్గతం చేయాలి'

కార్మిక నాయకుల డిమాండ్


సమావేశంలో నేలపై బైఠాయించిన కార్మిక నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం జిందాల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ అంశంపై కార్మిక నాయకులు సమావేశంలో నేలపై బైఠాయించారు. కార్మిక నాయకులు అందించిన వివరాలివి.. సోమవారం జిందాల్ తో జరిగిన ఒప్పందంపై యాజమాన్యాన్ని ప్రశ్నించేందుకు ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ నాయ కులు తమ కార్యకర్తలతో ఉక్కు అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లోని సీఎండీ కాన్ఫరెన్స్ హాలుకు వచ్చారు. దీంతో సీఎండీ అతుల్ భట్, డైరెక్టర్లు బాగ్చీ, పాండే అక్కడికి చేరుకున్నారు. వారితో నాయకులు మాట్లాడుతూ జిందాల్‌తో ఒప్పందం నష్టదాయకమని, వెంటనే ఎంవోయూను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కొంతసేపటి తర్వాత కార్మిక నాయకులు అక్కడ బైఠాయించడంతో పరిస్థితి స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. కొత్త ఒప్పందం ప్రకారం స్టీల్‌ప్లాంట్ మూడు నెలల్లో టర్న్ అరౌండ్ సాధిస్తుందని, ఈ నెల 30న బీఎఫ్–3 ప్రారంభించనున్నామని అధికారులు తెలిపారు. కార్మిక సంఘాలు యాజమాన్యానికి సహకరించాలని కోరారు. త్వరలో ఆలోచించి చెబుతామని ఇచ్చిన హామీతో చర్చలు ముగిశాయి. కార్యక్రమంలో డి.ఆదినారాయణ, కె.ఎస్.ఎన్. రావు, నీరుకొండ రామచంద్రరావు, అయోధ్యరామ్, యు.రామస్వామి, పాడి త్రినాధరావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు


ఉత్తర ద్వార దర్శనానికి సిద్ధమవుతున్న తిరుమల బాలాజీ దివ్యక్షేత్రం

అక్కిరెడ్డిపాలెం: వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి శ్రీవారి ఆలయాలు ముస్తాబవుతున్నాయి. షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలో కొలువైన తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శనివారం వేకువజామున 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనాలు ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.

23న గీతా స్వాధ్యాయ యజ్ఞం

డాబాగార్డెన్స్: ఆకాశవాణి కేంద్రం వెనుక ఉన్న ఉత్కల్ సాంస్కృతిక సమాజ్ ప్రాంగణంలో 23న గీతా స్వాధ్యాయ యజ్ఞం నిర్వహించనున్నట్టు గీతా ప్రచార సమితి అధ్యక్షుడు చావలి విశ్వేశ్వరరావు తెలిపారు. శ్రీనివాసానంద సరస్వతి మంగళాశాసనములతో గీతా జయంతి, ముక్కోటి ఏకాదశి స్వర్ణోత్సవాల సందర్భంగా ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గీతా ప్రచార సమితి సభ్యులచే సామూహిక సంపూర్ణ భగవద్గీత శ్లోకాల పారాయణ, వేద మంత్రోచ్ఛరణ, 54 మంది దంపతులచే గీతా స్వాధ్యా య యజ్ఞం ఘనంగా నిర్వహించనున్నట్టు చెప్పారు.

సంక్షేమ పథకాలతో సుపరిపాలన


69వ వార్డులో డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న ఉరుకూటి చందు


డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

కూర్మన్నపాలెం: సంక్షేమ పథకాలతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు(చందు) అన్నారు. అందుకే ఆయన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. 86వ వార్డు కూర్మన్నపాలెం సచివాలయ పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నాలుగన్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని సూచించే డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. చేగొండి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి వాడపల్లి రామచంద్రరాజు, మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్‌పట్నాయక్, చిట్టి దేవుడు, పరదేశి తదితరులు పాల్గొన్నారు.

75వ వార్డులో..

పెదగంట్యాడ: 75వ వార్డు నెల్లిముక్కు సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకుడు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. సచివాలయ పరిధిలో నాలుగన్నరేళ్లలో 18కోట్ల 66 లక్షల 16వేల 953 రూపాయలు లబ్ధి చేకూరిందని తెలిపారు. డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి తదితరులు పాల్గొన్నారు.

69వ వార్డులో..

అక్కిరెడ్డిపాలెం: 69వ వార్డు షీలానగర్ సచివాలయ పరిధిలోని హరిజన జగ్గయ్యపాలెంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.11,92,36,116 అందజేశారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల వివరాలు తెలిపే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ పి.సింహాచలం, నాయకులు ఈగలపాటి యువశ్రీ, కమరున్నీసా బేగం, పెట్ల అప్పారావు, ఎస్ఎండీ గౌస్, మళ్ల కుమార్, కె.సన్యాసిరావు, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ సన్నిధి.. భక్తజన పెన్నిధి

- కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- వైభవంగా మార్గశిర మాస రెండో గురువారం పూజలు


క్యూలో భక్తులు


స్వర్ణాభరణ అలంకరణలో సిరులతల్లి

డాబాగార్డెన్స్: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు.. విశాఖ వాసుల ఆరాధ్యదైవం సిరులతల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా రెండో గురువారం పూజలు వైభవంగా జరిగాయి. ప్రత్యేక అభిషేకాల అనంతరం అమ్మవారికి స్వర్ణాభరణ అలంకరణ చేసి బుధవారం అర్ధరాత్రి 12.05 నుంచి 1.30 గంటల వరకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తర్వాత వెండి కవచం తొడిగారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు అమ్మవారి సేవలో పాల్గొన్నారు. . గురువారం రాత్రి వరకు 40 వేల పైబడి భక్తులు దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా టౌన్‌కొత్తరోడ్డు జగన్నాథస్వామి ఆలయ ప్రాంగణంలో సుమారు ఐదు వేల మంది భక్తులకు అన్న సంతర్పణ చేశారు. అమ్మవారి దర్శనానికి పెందుర్తి, మధురవాడ, గాజువాక నుంచి వచ్చే భక్తుల కోసం ఓ బస్సు సర్వీస్ నడిపారు.